रीजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221 [Price Rs. 5.00 Paise.
రిజిస్ట్రీ సంఖ్య డి - 221 మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. २ | नई दिल्ली | सोमवार | १३ मार्च, १९९५ / २२ फालगुन, १९१६ शक | खंड १० |
| No. 2 | New Delhi | Monday | 13th March, 1995 / 22nd Phalgun, 1916 Saka | Vol. 10 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 13 మార్చి, 1995 / 22 ఫాల్గుణ, 1916 శక | సంపుటము. 10 |

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

*New Delhi, 21st February, 1995 / 2nd Phalgun, 1916 Saka*

The Translations in Telugu of the following, namely :-

(1) The Indian Stamp Act, 1899 (Act 2 of 1899); (2) The Revenue Recovery Act, 1890, (Act 1 of 1890); (3) The All India Services Act, 1951 (Act 61 of 1951) and (4) The Press Council Act, 1978 (Act 37 of 1978) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 21 ఫిబ్రవరి, 1995 / 2 ఫాల్గుణ, 1916 శక*

ఈ క్రింది చట్టములు ; అనగా :---

(1) ది ఇండియన్ స్టాంప్ యాక్టు, 1899 (1899లోని 2వ చట్టము); (2) ది రెవెన్యూ రికవరీ యాక్టు, 1890 (1890లోని 1వ చట్టము); (3) ది ఆల్ ఇండియా సర్వీసెస్ యాక్టు, 1951 (1951లోని 61వ చట్టము) మరియు (4) ది ప్రెస్ కౌన్సిల్ యాక్టు, 1978 (1978లోని 37వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# అఖిల భారత సేవల చట్టము, 1951

(1951 లోని 61వ చట్టము)

(29 అక్టోబరు, 1951)

సంఘమునకును రాజ్యములకును ఉమ్మడిగా నెందు అఖిల భారత సేవలలో భర్తీని మరియు ఆ సేవలయందు నియమించబడిన వ్యక్తుల సేవా షరతులను క్రమబద్ధము చేయుటకైన చట్టము.

పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:—

1. ఈ చట్టమును అఖిల భారత సేవల చట్టము, 1951 అని పేర్కొన వచ్చును. సంగ్రహనామము.

2. ఈ చట్టములో "అఖిల భారత సేవ" అనగా భారత పరిపాలక సేవ, లేక భారత పోలీసు సేవ అనబడు సేవ లేక పరిచ్ఛేదము 2ఎలో నిర్దిష్టపరచబడిన ఏదేని ఇతర సేవ అని అర్థము. నిర్వచనము.

2ఎ. కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ విషయమై నియతము చేయు తేదీ లగాయతు, ఈ క్రింద తెలిపిన అఖిల భారత సేవలను ఏర్పాటు చేయవలెను, మరియు వేరు వేరు సేవలకు వేరు వేరు తేదీలను నియతము చేయవచ్చును, అవేవనగా,— ఇతర అఖిల భారత సేవలు.

(1) భారత ఇంజనీర్ల సేవ (నీటిపారుదల, విద్యుచ్ఛక్తి, భవనములు మరియు రోడ్లు);

(2) భారత అటవీ సేవ;

(3) భారత వైద్య మరియు ఆరోగ్య సేవ.

3. (1) జమ్మూ-కాశ్మీరు రాజ్యముతో సహా సంబంధిత రాజ్య ప్రభుత్వము లతో సంప్రదించిన పిమ్మట కేంద్ర ప్రభుత్వము ఏదేని అఖిల భారత సేవలో భర్తీ చేయుటను మరియు ఆ సేవయందు నియమించబడిన వ్యక్తుల సేవా షరతులను క్రమబద్ధము చేయుటకు నియమములు చేయవచ్చును. భర్తీని మరియు సేవా షరతులను క్రమబద్ధము చేయుట.

(1ఏ) నియమములు చేయుటకై ఈ పరిచ్ఛేదము ద్వారా ఒసగబడిన అధికారములో ఈ చట్ట ప్రారంభపు తేదీకన్న ముందుది కాని తేదీ నుండి ఆ నియమములకు లేక వాటిలో వేటికైనను గతకాలిక ప్రభావమును కలిగించు అధికారము చేరియుండును. అయితే అట్టి నియమము వర్తించదగిన ఎవరేని వ్యక్తి హితములకు భంగము కలుగునట్లు ఏ నియమమునకైనను గతకాలిక ప్రభావము నొసగరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన ప్రతియొక నియమమును మరియు అట్టి ఏదేని నియమము క్రింద లేక దానిని పురస్క రించుకొని చేయబడిన ప్రతియొక వినియమమును అది చేయబడిన పిమ్మట వీలైనంత శీఘ్రముగా పార్లమెంటు అధివేశనములో నున్నప్పుడు మొత్తము ముప్పది దినముల

కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. ఆ ముప్పది దినములు, ఒకే అధివేశనములోగాని, రెండు లేక అంతకు ఎక్కువ వెనువెంటనే వచ్చు అధివేశనములలో గాని చేరియుండవచ్చును. మరియు పైన చెప్పబడిన అధివేశనము గాని, లేక వరుసగావచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనముగాని ముగియుటకు పూర్వమే ఆ నియమములో లేక వినియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ నియమము లేక ఆ వినియమము చేయబడరాదని ఉభయ సదనములు అంగీకరించినచో అటు పిమ్మట ఆ నియమము లేక వినియమము అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే ప్రభావము కలిగి యుండును లేక సందర్భానుసారముగా ప్రభావరహితమైయుండును. అయినప్పటికినీ ఆ నియమమునందలి లేక వినియమమునందలి ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని, అంతకుపూర్వము ఆ నియమము లేక వినియమము క్రింద చేయబడిన దేని శాసన మాన్యతకైనను భంగము కలిగించదు.

అస్తిత్వములో నున్న నియమముల కొనసాగింపు.

4. ఈ చట్ట ప్రారంభమునకు అవ్యవహిత పూర్వము అమలులో నుండి, ఏదేని అఖిల భారత సేవకు వర్తించదగు నియమములన్నియు అమలులో కొనసాగవలెను మరియు అవి ఈ చట్టము క్రింద చేయబడిన నియమములుగా భావించబడవలెను.